మధురస్మృతులు
(తిరుమలేశ శతకము)
కవి: శ్రీమాన్ అద్దంకి శ్రీరంగాచార్యులు

సీస పద్యము:

కత్తికిన్ దెగనట్టి కండరమ్ముల పుష్టి
సదలి పోయెనుగదా! సారముడిగి,
పచ్చి వక్కనయిన పచ్చడిగ నములు
దంతాలు పరువమ్ము ధ్వంసమాయె,
తుమ్మెదరెక్కల త్రోసిరాజనిపించు
కురులెల్ల రాలెగా కుదురు లడరి,
పువ్వురాలిన జాలు పులకించు వినజాలు
వీనుల సోకదు పిడుగుధ్వనులు

తే.గీ.

1
కాయము జరకృశంబయ్యె కాంతిబాసె
గడిచి పోయె నాపడచు కాల మంత
బ్రతికియుంటి నే జీవచ్ఛవంబు నగుచు
తియ్యదనము తిరిగి రాద తిరుమలేశ!.

2.
మాతృ దుగ్ధము లానుచు మౌనముద్ర
దాల్చు నను లేపి కప్పించు తల్లి జూచి
బోసినగవుల వెలుగున పులకరించు
తియ్యదనము తిరిగి రాద తిరుమలేశ!

3.
తల్లి చేయూత గైకొని తగుదనంచు
తప్పటడుగు వేసి నేతరలి వచ్చు
విశ్వ విజయోత్సవమ్మన విఱ్ఱవీగు

తియ్యదనము తిరిగి రాద తిరుమలేశ!

4.
పలక మీదను బొమ్మను పట్టిగీసి
పదుగురుకును జూపించి నే పరవశించు
చిత్రకళలను చిగురించు చిన్నతనపు
తియ్యదనము తిరిగి రాద తిరుమలేశ!

5.
పొగలబండిని మొదట నే పోల్చలేక
పింతజంతువుగా నెంచి బెరుగుచెంది
ప్లాటుఫారము వదలి నే పారునాటి
తియ్యదనము తిరిగి రాద తిరుమలేశ!

6.
కోకిలమ్మను పెంటాడి కొండలెక్కి
దాని గాంచక వేసరి దారిదప్పి
వాగుచెంతనే నడుమును వాల్చునాటి
తియ్యదనము తిరిగి రాద తిరుమలేశ!

7.
పసుపు బట్టలు ధరియించి పసిమిమీర
పంచశిఖలు శిరమ్మున నరలుచుండ
భిక్షుదండంబు చేబట్టి భిక్షవేడు
తియ్యదనము తిరిగి రాద తిరుమలేశ!

8.
రంగనాథుని సన్నిధిన్ రంగరాజ
'రంగ రంగా' యటంచు రాణమొప్ప
చిలకపలుకుగ నాగుండె కులుకునాటి
తియ్యదనము తిరిగి రాద తిరుమలేశ!

9.
క్రొత్తకాల్వలో మేమంత గ్రుంకులాడి
పైరుగాలికి బట్టలనారబట్టి
పొలముగట్టున బారుగ పోవునాటి
తియ్యదనము తిరిగి రాద తిరుమలేశ!

10.

అయిదు వందల దండెము లలయకుండ
దానికిన్ మించి బస్కీలు దమ్ముపట్టి
బిగువుగొట్టుచు నే నొడల్ పెంచునాటి
తియ్యదనము తిరిగి రాద తిరుమలేశ!

11.

ఇంట కిటకిట చుట్టాలు ఇరుకులాడ
సతికి వలపున పలుమారు సైగజేయ
వేళ కాదంచు పిసపిస పెడలునాటి
తియ్యదనము తిరిగి రాద తిరుమలేశ!

12.

మొదటి పద్యమున్ గోష్ఠిలో మొదలుపెట్టి
పిరికిదనమును క్రమముగా పిసిరిగొట్టి
సభను పిస్మయమ్మొనరింపజాలునాటి
తియ్యదనము తిరిగి రాద తిరుమలేశ!

13.

ప్రణవనాదమ్ము దశదిశల్ వ్యాప్తిజెంద
తాంగిట తక తోంకిట తక తాళగతుల
ఇంపుగా మృదంగంబు వాయించునపుడు
తియ్యదనము మెప్పు కోరెద తిరుమలేశ!

14.

మొదటిజీతము పెచ్చించి మురిసిపడుచు
క్రొత్తబట్టలు కొని తెచ్చి కోర్కెదీర
తల్లితండ్రుల కేనిచ్చి తనియునాటి
తియ్యదనము తిరిగి రాద తిరుమలేశ!

15.

వేయి 'వాలంటిరు' ల బార్లు పీధులందు
నడుగుతప్పక పిసపిస నరుగునపుడు
నాయకుడుగ నే మును ముందు నడచునాటి
తియ్యదనము మరువగలన తిరుమలేశ!

16.

కోడికూతకు మేల్కాంచి కాడిగట్టి

వలపు పెరుగున కలిపి నా పడతిగట్టు
కూడు నేకోడిగట్టున గుడుచునాటి
తియ్యదనము మరువగలన తిరుమలేశ!

17.
భజనస్తంభమ్ము చుట్టును భక్తితోడ
పల్లెవాసులతో జేరి పట్టుతోడ
చెక్కభజనలు చకచక సేయునాటి
తియ్యదనము మరువగలన తిరుమలేశ!

18.
కొండలెక్కుచు గబగబ గుండెలదర
కాళ్ళు చిడిముడి తడబడ కదలలేక
ఏడుకొండలవానినిన్ వేడునాటి
తియ్యదనము మరువగలన తిరుమలేశ!

19.
రంగు మోమున బూసుక రాజునగుచు
చమికిగప్పిన కోటున చమటకోర్చి
ఠీవి ధరియించు నటియించు తేజ మొరయ
తియ్యదనము మరువగలన తిరుమలేశ!

20.
ఏకకంఠాన నిజసతియేనుగూడి
ఇష్టదైవము వెన్నుని నింపు మీర
వేయినామాలు పాడుచు వేడువేళ
తియ్యదనము మరువగలన తిరుమలేశ!

21.
యోగవిన్యాసములు జేయు యోగివరుడు
'భావే' ముదమున వీక్షించి బాగుయనుచు
మమ్ము దీవింప యొడలు మరచునాటి
తియ్యదనము మరువగలన తిరుమలేశ!

22.
లోయలోదాగి యోగినై లోతుగలిగి
శాంత గంభీర తలముల కాంతులీను
మానససరోవరమున నే స్నానమాడు

తియ్యదనము మరువగలన తిరుమలేశ!

23.
కామరహిత మౌనిస్స్వార్ధకర్మజేసి
శక్తులన్నియు నే విశ్వశాంతి కొరకు
అర్పణముజేసి యానంద మందునాటి
తియ్యదనము మరువగలన తిరుమలేశ!

24.
పలుక తరముగాని యలఘు భావతతుల
చిలుక పలుకుల కులుకుల చిటుకు చిటుకు
తేట తెలుగునవెల్లకు తెలుపగలుగు
తియ్యదనము పొందుటెపుడు తిరుమలేశ!

25.
కలము బట్టించి దానిలో కవితబోసి
దరిసి గూర్చుండి దయతోడ ధారనొసగు
కమలనాభుని నిను కన గలుగునట్టి
తియ్యదనము నిలుపుమయ్య తిరుమలేశ!